ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 05.02.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 70 మంది సభ్యుల ఢిల్లీ శాసనసభకు ఈరోజు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది . సాయంత్రం 5 గంటల వరకు దాదాపు 58 శాతం ఓటింగ్ నమోదైంది.
2. 104 మంది భారతీయ అక్రమ వలసదారులతో - అమెరికా విమానం ఈ మధ్యాహ్నం అమృత్‌సర్‌లోని శ్రీ గురు రామ్‌దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది.
3. జమ్మూ కాశ్మీర్ లో భద్రతా అంశం పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు వరుసగా రెండో రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు.
4. అండర్-19 మహిళా క్రికెటర్ , తెలంగాణ లోని భద్రాచలానికి చెందిన - గొంగడి త్రిషకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి రూపాయల నగదు బహుమతి ప్రకటించారు.

## NEW EVE VOTER TURNOUT

70 మంది సభ్యుల ఢిల్లీ శాసనసభకు ఈరోజు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు దాదాపు 58 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 64 పోలింగ్ శాతం నమోదు కాగా, ఆగ్నేయ ఢిల్లీలో అత్యల్పంగా 54 శాతం ఓటింగ్ నమోదైంది. షాహదారాలో 61 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఉత్తర ఢిల్లీలో దాదాపు 58 శాతం , వాయువ్య ఢిల్లీలో 58 శాతానికి పైగా ఓటింగ్ నమోదయింది. ఎన్నికల్లో పోటీలో ఉన్న ప్రముఖ నాయకులలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన అరవింద్ కేజ్రీవాల్ , అతిషి, మనీష్ సిసోడియాలు ఉండగా, బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ, విజేందర్ గుప్తా, అరవిందర్ సింగ్ లవ్లీ, రమేష్ బిధూరి ఉన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున దేవేంద్ర యాదవ్ , సందీప్ దీక్షిత్ , అల్కా లాంబా తదితరులు ఉన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఎలాంటి అవాంతరాలు లేకుండా ఓటింగ్ జరిగేలా పలు ఏర్పాట్లు , సౌకర్యాలు

కల్పించారు. 8వ తేది శనివారం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఇలా ఉండగా, తమిళనాడులోని ఈరోడ్-తూర్పు అసెంబ్లీ స్థానం, ఉత్తరప్రదేశ్ లోని మిల్కీపూర్‌లో కూడా ఉప ఎన్నికలకు ఈరోజు పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు ఈరోడ్-ఈస్ట్‌లో 64.02 శాతానికి పైగా, మిల్కీపూర్‌లో 65.25 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది.

**NSD**

**PUNJAB-INDIANS DEPORTED**

104 మంది భారతీయ అక్రమ వలసదారులతో - అమెరికా విమానం ఈ మధ్యాహ్నం అమృత్‌సర్‌లోని శ్రీ గురు రామ్‌దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. వీరిలో 30 మంది పంజాబ్‌కు చెందినవారు కాగా, మిగతా వారు చండీగఢ్, హర్యానా, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లకు చెందినవారు న్నారు. విమానాశ్రయ అధికారుల సమన్వయంతో అమృత్‌సర్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. అమెరికా నుంచి బహిష్కరణకు గురైన వీరందరి ధృవీకరణ ప్రక్రియ జరుగుతోంది. అమెరికాలో కొత్త పాలన చేపట్టిన తర్వాత ఆ దేశం నుంచి భారతీయులు బహిష్కరణకు గురికావడం ఇదే తొలిసారి.

**NSD**

## PM- MAHAKUMBH

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రయాగ్‌రాజ్ లోని మహా కుంభ్ సంగమంలో ఈరోజు పవిత్ర స్నానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. ప్రధానమంత్రి తన పర్యటన సందర్భంగా గంగా , యమునా, సరస్వతీ నదుల త్రివేణి సంగమం వద్ద పూజలు చేశారు.

**NSD**

## TRIPURA-AMIT SHAH-EMPLOYMENT

త్రిపురలో ఫార్మసిస్ట్‌లు, లేబొరేటరీ టెక్నీషియన్లు , మల్టీ టాస్కింగ్ సిబ్బందితో సహా అర్హత కలిగిన అభ్యర్థులకు నియమాక పత్రాలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికిసిత్ త్రిపుర , వికసిత్ భారత్ పథకాల్లో భాగంగా 2 వేల 806

మంది లబ్ధిదారులు  ఈ నియామకపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమిత్ షా.... గతంలో అశాంతి, అవినీతికి సాక్షిగా ఉన్న రాష్ట్రం  ఇప్పుడు అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు.

**NSD**

**DAY SHAH-J&K MEETING**

జమ్ముూ కాశ్మీర్ లో భద్రతా అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా  ఈరోజు వరుసగా రెండో రోజు సమీక్షా సమావేశం నిర్వహిం  చారు. నిన్న హోంమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశానికి హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ , ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది , ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత నెలలో జరిగిన సమీక్షా సమావేశంలో , జమ్ముూ కాశ్మీర్‌లో ఉగ్రవాద నిర్మూలనకు సమన్వయంతో పని చేయాలని , అమిత్ షా  అన్ని భద్రతా సంస్థలను ఆదేశించారు. మిషన్ మోడ్‌లో - ఏరియా డామినేషన్ ప్లాన్ , జీరో టెర్రర్ ప్లాన్ అమలును మంత్రి వివరించారు. ఈ సమావేశంలో, తీవ్రవాద సంఘటనలు, అక్రమ చొరబాట్లు, ఉగ్రవాద సంస్థల్లో యువత  నియామకాల్లో  గణనీయమైన తగ్గుదల కోసం భద్రతా సంస్థలు చేసిన ప్రయత్నాలను అమిత్ షా ప్రశంసించారు.

**NSD**

**JAISHANKAR - UNGA PREZ**

విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో  UNGA అధ్యక్షుడు ఫిలిమోన్ యాంగ్ తో సమావేశమయ్యారు. ఐక్యరాజ్య  సమితి ఎజెండాలో ని వివిధ అంశాలపై చర్చించామని మంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు జైశంకర్ చెప్పారు.

**NSD**

**VAISHNAW - OPEN AI CEO**

కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు Open AI CEO సామ్ ఆల్ట్‌మన్‌ను కలిశారు.  ఈ సందర్భంగా  మాట్లాడుతూ అశ్విని  వైష్ణవ్... సాంకేతికతను  విరివిగా

ఉపయోగించడంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమకు  మార్గనిర్దేశం చేస్తున్నారని అన్నారు. కాగా, ప్రధానమంత్రి దార్శనికతను - ఆల్ట్‌మాన్ ప్రశంసించారు. GPUలు, మోడల్, యాప్‌లను రూపొందించే AI స్టాక్ వ్యూహాలపై ఓపెన్ AI CEO సామ్ ఆల్ట్‌మన్ తో వివరంగా చర్చించినట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**NSD**

**AGA KHAN- DIED**

ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక నాయకుడు అగాఖాన్ IV, పోర్చుగల్‌లో మరణించారు. ఆయన వయస్సు 88 సంవత్సరాలు. ఆగా ఖాన్ 20 ఏళ్ల వయస్సులో ఇమామ్ అయ్యారు. అగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ కు నాయకత్వం వహించారు. 30 దేశాలలో ఆరోగ్యం, విద్య, జీవనోపాధిని మెరుగుపరిచా రు. ముస్లిం సమాజాలు , పశ్చిమ దేశాల మధ్య మెరుగైన సంబంధాలు నెలకొల్పడంలో ప్రసిద్ధి చెందా రు. లక్షలాది మంది ఇస్మాయిలీ ముస్లింల నాయకుడు ప్రిన్స్ కరీం అగాఖాన్ IV మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. అగాఖాన్ తన జీవితాన్ని ప్రజా సేవ , ఆధ్యాత్మికతకు అంకితం చేసిన దూరదృష్టి గలవారని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఆరోగ్యం , విద్య, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత వంటి రంగాలలో అగాఖాన్ సహకారం - అనేక మందికి స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ప్రధానమంత్రి తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు , ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది అనుచరులకు ప్రధానమంత్రి సంతాపాన్ని తెలిపారు.

**NSD**

**<u>REWARD - TRISHA:</u>**

అండర్-19 మహిళా క్రికెటర్ , తెలంగాణ లోని భద్రాచలా నికి చెందిన - గొంగడి త్రిషకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి రూపాయల నగదు బహుమతి ప్రకటించారు. ఈరోజు హైదరాబాద్, జూబ్లీహిల్స్ లోని నివాసంలో ముఖ్యమంత్రిని గొంగడి త్రిష మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా.. అండర్- 19 ప్రపంచ కప్ లో అద్భుతంగా రాణించిన త్రిషను రేవంత్ రెడ్డి అభినందించారు. భవిష్యత్‌లో దేశం తరఫున మరింతగా రాణించాలని

ఆయన కోరారు. త్రిషతో పాటు తెలంగాణకు చెందిన  ధృతి, హెడ్ కోచ్ నౌషీన్ , ట్రైనర్ షాలినీకి 10 లక్షల చొప్పున నగదు బహుమానాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు.

(HYD-PTC)

**UTTAM:**

తెలంగాణ రాష్ట్రంలో కులాల ఆధారిత సామాజిక, ఆర్థిక సర్వే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరిగిన అత్యంత శాస్త్రీయ, పారదర్శక, ఖచ్చితమైన జనాభా అధ్యయనమని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పేవన్ని బూటకపు లేఖలని అన్నారు. ఈరోజు ప్రణాళిక విభాగం పవర్ ప్రజెంటేషన్ కు ముందు అసెంబ్లీ కమిటీ హాల్ లో ఆయన మీడియో మాట్లాడుతూ.. ఇది 2011 జనాభా లెక్కల తర్వాత చేపట్టిన మొట్టమొదటి క్షేత్ర ఆధారిత కుల సర్వే అని చెప్పారు.

PN

**GAURAV EP-I 05.02.2025**

**NEW EVE VOTER TURNOUT**

Voting for 70 member Delhi assembly ended peacefully today, with nearly 58 percent voter turnout till 5 PM. The highest poll percentage of around 64 was recorded in North East Delhi district while  South East district recorded the lowest voter percentage of around 54 percent. In Shahdara district, poll percentage of over 61 percent was recorded. Nearly 58 percent  voter turnout was registered in North Delhi and over 58 percent in North West. Prominent leaders whose fate was sealed in the EVMs today include Arvind Kejriwal, Atishi, Manish Sisodia of Aam Aadmi Party, and Parvesh Verma, Vijender Gupta, Arvinder Singh Lovely, and Ramesh Bidhuri of BJP. From Congress side, Devendra Yadav, Sandeep Dixit, and Alka Lamba were the prominent faces in this election. Election Commission had made elaborate security arrangements to ensure free and fair polls in the national capital. Several arrangements and faciulities were provided at polling booths to ensure hassle free voting. The counting will take place on Saturday. Meanhwile, voting for bye-polls was also held in Erode-East assembly seat in Tamil Nadu and Milkipur in Uttar Pradesh. Till 5 PM, over 64.02 per cent voter turnout was recorded in Erode-East and

around 65.25 percent in Milkipur.

**<><><><>Reporting Team /1839 hrs**

**GAURAV::RZ EP-I 05-02-2025**
**PUNJAB-INDIANS DEPORTED**

A US aircraft carrying 104 illegal Indian immigrants landed at the Shri Guru Ramdas Ji International Airport in Amritsar this afternoon. According to sources, 30 of the deportees are from Punjab, while others are from Chandigarh, Haryana, Gujarat, Maharashtra, and Uttar Pradesh. The Amritsar administration has made all arrangements in coordination with the airport authorities. The verification and background process of all the deportees are underway. This is the first deportation since the new regime took over in the US.

**<><><><>RAJESH BALI/ JALANDHAR/ MAIL/1713 HRS**
**PARAS:: KAMINI DP-I 05.02.2025**
**NEW PM- MAHAKUMBH**

Prime Minister Narendra Modi today took a holy dip in Triveni Sangam at Mahakumbh, Prayagraj. In a social media post, Mr Modi said, the Snan at the Sangam is a moment of divine connection. He said, like the crores of others who have taken part in it, he was also filled with a spirit of devotion. Mr Modi hoped that Maa Ganga will bless countrymen with peace, wisdom, good health and harmony.

**<><>DIPENDRA/AMAN/PRAYAGRAJ/1256 HRS**
**GAURAV::RZ EP-I 05-02-2025**
**TRIPURA-AMIT SHAH-EMPLOYMENT**

Union Home Minister Amit Shah today virtually addressed a mega event held in Agartala for the distribution of appointment letters to qualified candidates, including those for the posts of pharmacists, laboratory technicians, and multi-tasking staff. Mr. Shah said the 2,806 beneficiaries who received offer letters today have become part of Prime Minister Narendra Modi's Viksit Tripura and Viksit Bharat endeavors. Mr. Shah said the state, which was earlier witness to unrest and corruption, is moving on the path of development. The Home Minister said Tripura, which had often been tagged as landlocked, has now turned into a land-linked state. Spoke to Akashvani News, Aparna Sarkar, a candidate who received an offer letter today, said:

**S/B - APARNA SARKAR**

**<><><><>KUNAL SHINDE/ AGARTALA/ MAIL/ 1838 HRS.**

**PARAS DP-I 05.02.2025**

**DAY SHAH-J&K MEETING**

Union Home Minister Amit Shah is holding a security review meeting on the second consecutive day on Jammu and Kashmir in New Delhi today. The meeting chaired by the Home Minister yesterday was attended by Home Secretary Govind Mohan, Army Chief General Upendra Dwivedi and other senior officials. In the review meeting held last month, the Union Home Minister had directed all security agencies to adopt a zero tolerance policy against terrorism and work in a coordinated manner to eliminate terrorism in Jammu and Kashmir. He had emphasized on the implementation of Area Domination Plan and Zero Terror Plan in mission mode. In that meeting, Mr. Shah appreciated efforts of the security agencies for a significant decline in terrorist incidents, infiltration and recruitment of youth in terrorist organizations.

**<><>BHUPENDRA/PALLAVI/1312 HRS**

**GAURAV EP I 05-02-2025**

**JAISHANKAR - UNGA PREZ**

External Affairs Minister Dr. S. Jaishankar today met UNGA President Philemon Yang in New Delhi. In a social media post, Dr. Jaishankar said they discussed various issues on the UN agenda, including the need for reformed multilateralism. He said they also exchanged views on regional, global, and developmental issues.

**<><>Suparna/1528 hrs**

**PARAS EP-I 05.02.2025**

**VAISHNAW - OPEN AI CEO**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw met OpenAI CEO Sam Altman today. Mr. Vaishnaw said, Prime Minister Narendra Modi guides them to democratise technology and Mr. Altman appreciated Prime Minister's vision. The Minister said, he had a super cool discussion with the Open AI CEO on strategy of creating the entire AI stack - GPUs, model, and apps.

<><>Suparna/1435 hrs

**PARAS DP-II 05.02.2025**

**AGA KHAN- DIED**

The Aga Khan IV, spiritual leader of Ismaili Muslims, has died at 88 in Portugal. He became imam at age 20. He led the Aga Khan Development Network, improving health, education, and livelihoods in 30 countries. He is well known for building bridges between Muslim societies and the West. Prince Karim Aga Khan was the 49th hereditary imam of the Ismaili Muslims. He succeeded his grandfather as imam of the Ismaili Muslims in 1957 at the age of 20. Over decades, the Aga Khan evolved into a business magnate and a philanthropist, moving between the spiritual and the worldly with ease. The Aga Khan will be buried in Lisbon. His successor, named in his will, will be announced soon in the presence of his family and religious leaders in Lisbon before the name is made public. He is survived by three sons, a daughter, and grandchildren.

<><><>**NEELAM/NET/1341 HRS**

**PM-AGA KHAN**

Prime Minister Narendra Modi has expressed sadness over the demise of Prince Karim Aga Khan IV, the leader of millions of Ismaili Muslims. In a social media post, Mr. Modi said that Prince Karim Aga Khan was a visionary who dedicated his life to service and spirituality. The Prime Minister added that the contributions of Prince Karim Aga Khan IV in areas like health, education, rural development, and women empowerment will continue to inspire several people. Mr. Modi said he will cherish interactions with Aga Khan. The Prime Minister also shared heartfelt condolences to his family and the millions of followers and admirers across the world.

**<><><>PRIYA/1700 HRS**

**REWARD:**

Under -19 women cricketer Gongadi Trisha paid a courtesy call on Chief Minister Revanth Reddy at his Jubilee Hills residence in Hyderabad today. The Chief Minister congratulated Trisha for her outstanding performance in the recently held Under-19 Cricket World Cup in Malaysia. Chief Minister wished Trisha to excel in field of cricket and bring more laurels to country in future. On the occasion , Revanth Reddy announced a cash reward of One Crore rupees for Cricketer Trisha and 10 lakhs rupees to Dhruti Kesari, a member of the Under-19 World Cup team from Telangana. Under-19

World Cup team Head Coach Nausheen and trainer Shalini are being given 10 lakh rupees each cash prize.

**UTTAM:**

Irrigation and Civil Supplies Minister Capt. N. Uttam Kumar Reddy said the caste-based socio-economic survey conducted by Congress government in Telangana was the most scientific, transparent and accurate population study since Independence. He stated that this was the first-ever field-based caste survey undertaken after the 2011 Census, making all figures cited by opposition parties false and fictitious. Addressing the media at Assembly Committee Hall today before participating in a PowerPoint presentation by Planning Department, the minister, who was also Chairman of Cabinet Sub Committee for survey, said that the government had ensured the highest level of accuracy in data collection. Uttam Kumar Reddy claimed that no authentic caste-based data had been compiled in the past, particularly for Backward Classes (BCs and said this was the first legitimate and detailed caste survey. The findings would help shape welfare policies by assessing the socio-economic conditions of different communities. He assured that the data was reliable and free from political influence, as government staff had carried out the entire exercise he added.